RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 29 పేజీలు - 08 శనివారం 27 డిసెంబర్ 2025

## ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రమాదం: టెక్కీ మృతి




తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 26: అతివేగం ఓ యువకుడి ప్రాణాన్ని బలి తీసుకుంది. నగరంలోని గచ్చిబౌలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువ సాఫ్ట్‌వేర్ ప్రాణాలు కోల్పోయాడు. వరంగల్ జిల్లాకు చెందిన పునీత్ యాదవ్ (23) గౌలిదొడ్డిలోని ఓ హాస్టల్‌లో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. గత అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై పునీత్, అతడి స్నేహితుడితో కలిసి గౌలిదొడ్డి నుంచి గచ్చిబౌలికి వస్తున్నాడు. అయితే పునీత్ వేగంగా బైక్‌ను నడపడంతో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో పునీత్, అతడి స్నేహితులు కిందపడిపోయారు. బైక్ నడుపుతున్న పునీత్ యాదవ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న అతడి స్నేహితుడు మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని గాయపడ్డ వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే పునీత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆళ్లగడ్డ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ఢీకొన్న ట్రావెల్ బస్సు
- ప్రమాదంలో నలుగురు హైదరాబాదీల మృతి
- ప్రమాదంపై మంత్రి జనార్ధన్ రెడ్డి ఆరా


2లో

## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన

- పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలి


2లో

## సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము



తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 26: న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు మిగతా2లో...

## ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

### కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మ మహా జాతర

- శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా గద్దెల పునర్నిర్మాణం
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..
- సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..
- పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..
- 30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం..
- అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క



తొలి అక్షరం/ములుగు,డిసెంబర్ 26: ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు మిగతా2లో...

## ప్రభుత్వంపై కెసిఆర్ సమరశంఖం

- నిధులు, నీళ్లు, నియామకాలపై మరోమారు జంగ్
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభలు
- పాలమూరు-రంగారెడ్డికి అన్యాయంపై నిలదీసే యత్నం
- మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో సమీక్ష



తొలి అక్షరం/గజ్వేల్,డిసెంబర్ 26: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు సమరశంఖం పూరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయిన నేపథ్యంలో, మళ్ళీ 'నీళ్లు-నిధులు-నియామకాలు' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచే సమరం పూరించాలని చూస్తున్నట్లుగా తెలుస్తోంది. శుక్రవారం ఎర్రవల్లిలోని తన నివాసంలో మిగతా2లో...



## మన్మోహన్ సింగ్‌కు సిఎం రేవంత్ నివాళి

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 26: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ఘనంగా నివాళి అర్పించారు. మన్మోహన్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి సిఎం తదితరులు నివాళులు అర్పించారు. సీఎం సలహాదారు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.

## మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు బరాబర్ చెప్పకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్



తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 26: కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం

- రప్పారప్పా అంటూ జంతుబలులు..రక్తాభిషేకాలా
- ఇలాంటి దుర్మార్గాలను సహించబోం
- జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు



తొలి అక్షరం/తిరుపతి,డిసెంబర్ 26: హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీకరించేది లేదన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మళ్ళీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్‌లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు. మిగతా2లో...

## కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు

- ప్రేమించి పెళ్లి చేసుకున్నా.. నిత్యం అనుమానమే
- పెట్రోల్ పోసి భార్యకు నిప్పటించిన దుర్మార్గుడు



తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 26: హైదరాబాద్ నగరంలోని నల్లకుంటలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను అనుమానంతో ఓ కిరాతకుడు దారుణంగా హత్య చేశాడు. అది కూడా పిల్లల ముందే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. భార్యపై విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. అడ్డువెళ్లిన కూతురును కూడా మంటల్లోకి తోయగా ఆమె తృటిలో తప్పించుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. నల్గొండ జిల్లా హుజురాబాద్‌కు చెందిన దంపతులు వెంకటేశ్, త్రివేణి నల్లకుంటలో నివాసం ఉంటున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరికి ఓ కూతురు, కుమారుడు ఉన్నారు. అయితే ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను వెంకటేశ్ తరచూ అనుమానిస్తుండే వాడు. మిగతా2లో...

# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు. మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తి అవుతాయి. మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్య మంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్య మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే...

**ఢిల్లీ నాయకత్వం పిలుపుకోసం ఎదురు చూస్తున్నా**

**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 26:** ఎమ్మెల్యే రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఎప్పికైనా సొంతింటికి వెళ్లక తప్పదని చెప్పారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను బీజేపీకినిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు. అసెంబ్లీలో స్వేచ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా



తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేచ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేచ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి.

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది.కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

# మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేస్తానని రేవంత్ రెడ్డి శపథం చేస్తున్నాడని తెలిపారు. జనవరి 1 నుంచి మహిళలకు రూ.2500 ఇస్తానని శపథం చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే.. అనిల్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని అరికెపూడి గాంధీకి సవాలు విసిరారు. ఎమ్మెల్యే పేరులో గాంధీ మాత్రమే ఉందని.. కానీ చేసేది భూకబ్జాలు అని విమర్శించారు. అల్విన్ కాలనీలో సమావేశం పెడతామంటే ఫంక్షన్ హాలు యజమాని బెదిరించాడని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఎవరితో సంబంధం లేకుండా బీఆర్ఎస్‌కు జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌ను అప్పజెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 23 ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. హైదరాబాద్ వాసులందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారని తెలిపారు. 40శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సరైన నాయకులకు అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. స్థానిక నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు గెలిస్తే కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేస్తారంటా అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను ఎన్ని ముక్కలు చేసినా ఓట్లు వేసేది ప్రజలే అని అన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు భూకబ్జాలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. మంత్రి కొడుకుపై కేసు పెట్టిన అబీబుల్లాఖాన్‌ను బదిలీ చేశారని తెలిపారు. గన్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కూతురే స్వయంగా చెప్పిందని గుర్తుచేశారు.

# రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

# ఆళ్లగడ్డ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**తొలి అక్షరం/నంద్యాల,డిసెంబర్ 26:** ఆళ్లగడ్డ మండలం నల్లగట్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ట్రావెల్స్ బస్సు ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో వేగంగా దూసుకెళ్లిన కారు.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న సీజీఆర్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. దీంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మృతులంతా హైదరాబాద్ వాసులుగా తెలుస్తోంది. మృతిచెందిన వారిని గుండురావు (60), శ్రావణ్ (22), నరసింహ, బన్నీగా గుర్తించారు. తోటి ప్రయాణికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను రక్షించి స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలిస్తున్నారు. మరోవైపు ఘటనా స్థలాన్ని డీఎస్పీ ప్రమోద్ కుమార్ సైతం పరిశీలించారు. ఈ ప్రమాదంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మృతిచెందడం అత్యంత దురదృష్టకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరచూ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్న క్రమంలో ప్రయాణికులు, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి జనార్దన్ రెడ్డి సూచించారు.

# ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 26:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచిక ప్రమాదకర స్థాయిలో నమోదైంది. అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగా నమోదయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని నగరంలో తీవ్ర కాలుష్యంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య సంక్షోభానికి పర్యావరణ నిపుణులు సమర్థవంతమైన పరిష్కారాన్ని కొనుగొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం. ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉందని అన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శుక్రవారం ఉదయం రాజధాని నగరంలో గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది. ఔ÷హావఎ÷ ద్వారకలో 253, అరబిందో మార్గ్ (258), మందిర్ మార్గ్ (234), ఎఉఎ విమానాశ్రయం ÷3 (239)గా గాలి నాణ్యత నమోదైంది.

# కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయంపై భార్యను తీవ్రంగా వేధించేవాడు. వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. తాజాగా భర్త వేధింపులు తాళలేక భార్య త్రివేణి పుట్టింటికి వెళ్లింది. దీంతో అక్కడికి వెళ్లిన వెంకటేశ్.. తాను మారానని, ఇకపై బాగా చూసుకుంటానంటూ నమ్మించి త్రివేణిని హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. అయితే తీసుకొచ్చిన కొద్దరోజులకే ఆమెను అతి దారుణంగా చంపేశాడు. ఎప్పటిలాగే అనుమానంతో భార్యతో గొడవకు దిగి విచక్షణ మరిచి ఆమెపై దాడి చేశాడు. అంతటితో ఆగకుండా త్రివేణిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు.అడ్డుకున్న కూతురినీ మంటల్లో తోసేసిన వెంకటేశ్ అక్కడి నుంచి పరారయ్యాడు. అరుపులు, కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసి ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే త్రివేణి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కూతురు స్వల్పగాయాలతో బయటపడింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలించారు. కేవలం 12 గంటల్లోనే వెంకటేశ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. . బాగా చూసుకుంటానని నమ్మించి తమ కుమార్తెను ఇలా దారుణంగా చంపేశాడంటూ త్రివేణి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అనుమానంతో భార్యను హత్య చేసి భర్త జైలు పాలవడంతో.. ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలిపోయారు. తల్లి కోసం చిన్నారులు విలపిస్తున్న తీరు అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది.

# ప్రభుత్వంపై కెసిఆర్ సమరశంఖం

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో ఆయన సుదీర్ఘంగా సమావేశమై పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేశారు. ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ నీటి కేటాయింపు లకు అంగీకరించడం ద్వారా దక్షిణ తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం చేస్తోందని కేసీఆర్ మండిపడ్డారు.ఈ అన్యాయాన్ని ఎండగట్టడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడానికి మూడు ఉమ్మడి జిల్లాల్లో మూడు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగిలో ఒక సభను, నల్గొండ జిల్లాలోని దేవరకొండ లేదా కొండమల్లేపల్లిలో రెండో సభను, మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యంత భారీ స్థాయిలో మూడో సభను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.రాబోయే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ బహిరంగ సభలను ప్రారంభించాలని కేసీఆర్ నేతలకు దిశానిర్దేశర చేశారు. సంక్రాంతి పండుగ కంటే ముందే ఒక సభను నిర్వహించి, పండుగ తర్వాత మిగిలిన రెండు సభలను పూర్తి చేయాలా? లేక మూడు సభలను సంక్రాంతి తర్వాతే వరుసగా నిర్వహిం చాలా అనే అంశంపై తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ముఖ్యంగా ఈ మూడు సభలకు కేసీఆర్ స్వయంగా హాజరై ప్రసంగించబోతుండటంతో అటు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత పదేళ్ల తమ పాలనలో చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పోలుస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో వెనకడుగు వేయకూడదని ఆయన నేతలకు స్పష్టం చేశారు. ఈ సభల ద్వారా దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును తిరిగి నిరూపించుకోవాలని చూస్తోంది.

# 42శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

**● సిఎం రేవంత్‌కు ఆర్. కృష్ణయ్య లేఖ**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 26:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం అమలు చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# చిన్నారిని ఆశీర్వదించిన-నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**● నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ● సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ● మండల అధ్యక్షులు బక్కి అశోక్**



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మూసిన శ్రీనివాస్-అరుణ ల మనుమడు రితిక్ ల మొదటి పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్,మండలప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మండల నాయకులు కొణిజేటి బిక్షపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్, బోమ్మేరాబోయిన రమేష్,రామాలయ కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, మెట్టు నర్సింహా రెడ్డి,చల్లా పాపి రెడ్డి, డాక్టర్ కుమారస్వామి వజ్రల వెంకట్ రెడ్డి, తాళ్లపెల్లి భాస్కర్, నేతుల సారంగపాని గంద్రకోటి చెన్నకేశవులు, చల్లా కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**- నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన తాటిపల్లి శివకుమార్ మనవరాలు నామకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నర్సంపేట ఏజీపీ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,మండల నాయకులు కొణిజేటి బిక్షపతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్, రామాలయ కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఆకృతి డెంటల్ హాస్పిటల్ న్యూ బ్రాంచ్ ఘన ప్రారంభం

**● పేదలకు అందుబాటు ధరల్లో అత్యాధునిక దంత వైద్య సేవలు అందించడం అభినందనీయం: ఎమ్మెల్యే**

**● జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**







**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 26:** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఆకృతి డెంటల్ హాస్పిటల్ నూతన బ్రాంచ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగాల సంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరై ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా డెంటల్ వైద్యురాలు డాక్టర్ భాగ్యశ్రీ ప్రజలకు అందిస్తున్న విశ్వసనీయ సేవలు అభినందనీయమని ప్రశంసిస్తూ.... ఘన సత్కారం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరణను మరింతగా పెంచుకోవాలని సూచించారు. ప్రజలకు ఉత్తమ సేవలే నిజమైన గుర్తింపునిస్తాయని, ఆ నమ్మకాన్ని రెట్టింపు చేసుకునేలా ముందుకెళ్లాలని ఆకృతి డెంటల్ హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. పేదలకు అందుబాటు ధరల్లో అత్యాధునిక దంత వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే శంకర్ ప్రశంసించారు. అనంతరం డాక్టర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ 2014 నుంచే షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో బ్రాంచ్1 ద్వారా నాణ్యమైన దంత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సేవలను మరింత విస్తృతంగా అందించాలనే లక్ష్యంతోనే ఆకృతి డెంటల్ హాస్పిటల్ న్యూ బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు వివరించారు. అనుభవజ్ఞులైన సీనియర్ డెంటల్ వైద్యుల పర్యవేక్షణలో, అత్యాధునిక సాంకేతిక పరికరాలతో అన్ని రకాల దంత చికిత్సలను అందిస్తున్నామని చెప్పారు. ఇంతవరకు మెరుగైన డెంటల్ చికిత్సల కోసం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై అలాంటి అవసరం లేకుండా స్థానిక పట్టణ కేంద్రంలోనే అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని, అందుకే అతి తక్కువ ధరలకే అత్యుత్తమ నాణ్యత గల దంత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆకృతి డెంటల్ హాస్పిటల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నూతన బ్రాంచ్ ప్రారంభాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్





**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామానికి చెందిన ముసుకు ఆగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. కావున బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్, ఉపసర్పంచ్ ఎర్ర సుజాత -రాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి భూక్య రమేష్ పర్సనల్ జెండాలో భాగంగా పేద వారికి, మరణించిన వారికి ఆర్థిక సహాయాన్ని అందిస్తానని చెప్పడం జరిగింది. అందులో భాగంగానే 5000 రూపాయలు ఆర్థిక సాహయం అందించడం జరిగింది. కార్యక్రమంలో బంజరపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంజరపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నాల స్వామి తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అందమైన చిరునవ్వుకు దంత ఆరోగ్యం అత్యంత కీలకం

**● ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 26:** అందమైన చిరునవ్వుతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి దంతాల ఆరోగ్యం ఎంతో అవసరమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ రోడ్డులో మోహన్, డాక్టర్ భాగ్యశ్రీలు నూతనంగా ఏర్పాటు చేసిన ఆకృతి డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూశరీర ఆరోగ్యానికి దంత ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. పట్టణ ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో, అందుబాటు ధరల్లో నాణ్యమైన దంత వైద్య సేవలు అందించేందుకు ఆకృతి డెంటల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు కూడా దంత చికిత్సలు సులభంగా అందేలా నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కానుగు, అనంతయ్య ఈశ్వర్ రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్, రాయికల్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు లింగం, దినేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ప్రారంభమైన ఆకృతి డెంటల్ హాస్పిటల్ షాద్‌నగర్ ప్రజలకు మేలు చేయాలని ఆకాంక్షించారు.

# ఆకృతి డెంటల్ ఆస్పత్రి యజమాన్యాన్ని ఘనంగా సత్కరించిన జర్నలిస్ట్ శంకర్, జగన్



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 26:** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన ఆకృతి డెంటల్ ఆస్పత్రి యాజమాన్యాన్ని షాద్‌నగర్ మీడియా మిత్రుల ఆధ్వర్యంలో జర్నలిస్టులు శంకర్, జగన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అత్యాధునిక దంత వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఆకృతి డెంటల్ ఆస్పత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఇకపై చిన్నచిన్న దంత సమస్యల కోసం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, షాద్‌నగర్‌లోనే అన్ని రకాల డెంటల్ ట్రీట్మెంట్లు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆస్పత్రి యాజమాన్యం మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలను సరసమైన ధరల్లో అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారం కాకుండా చికిత్సలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యమే తమ బాధ్యతగా భావించి, ఆధునిక పరికరాలు, అనుభవజ్ఞులైన డాక్టర్లతో సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మీడియా మిత్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొని ఆకృతి డెంటల్ ఆస్పత్రి యాజమాన్యాన్ని అభినందించారు. పట్టణంలోనే అత్యాధునిక డెంటల్ సేవలు అందుబాటులోకి రావడం షాద్‌నగర్ ప్రజలకు శుభవార్తగా నిలిచిందని వారు అభిప్రాయపడ్డారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్- సురేఖ ల మనవరాలు 21 బారసాల వేడుకలో పాల్గొని చిన్నారి ఇషా ని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,వారితోపాటు మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,మాజీ జడ్పీ కోప్షన్ సభ్యులు ఎస్.కె అబ్దుల్ నబీ,దాసరి శ్రీనివాస్,క్లస్టర్ ఇంచార్జ్ లు బొల్లెబోయిన వీరస్వామి, కారింగుల సురేష్ గౌడ్,రామాలయం కమిటీ మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,నాయకులు ఈదునూరి వెంకన్న,కోటి రెడ్డి,మాతంగి రాజు,రేగుల అశోక్,గడ్డం రమేష్, మంగళపల్లి వెంకటేశ్వర్లు, మాతంగి కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# రామన్న కుంట తండ సర్పంచ్‌ని అభినందించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రామన్న కుంట తండ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుగులోతు రేణుక - వీరన్న గెలిచిన సందర్భంగా సర్పంచ్ గుగులోతు రేణుక - వీరన్న ఉప సర్పంచ్ బానోతు నీల , వార్డు సభ్యు లు గుగులోతు భాస్కర్ గుగులోతు శివాని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందినందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విజయ్, కుమార్, రాజకుమార్, రవి, వెంకన్న, బాలాజీ,సక్రు సోంకు తదితరులు పాల్గొన్నారు.

# నరసన్న మృతి చాలా బాధాకరంధైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 26:** రామన్నపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ ,కార్మిక సంఘ నాయకుడు గొరిగే నరసింహా మృతిచెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన లిదైద రవీందర్ లి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండాల నర్సింహ,గుండాల సతీష్, యాదయ్య, గుండాల రమేష్,మహేశ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# రావూస్ విద్యాసంస్థల వార్షికోత్సవానికి మంత్రి ఫరూక్‌కు ఆహ్వానం

**● ఈ నెల 30వ తేదీ ఎల్‌కెఆర్ కన్వెన్షన్ సెంటర్లో రావూస్ విద్యాసంస్థల 33వ వార్షికోత్సవ వేడుకలు**

**తొలి అక్షరం/నంద్యాల:** స్థానిక రావూస్ విద్యాసంస్థల 33వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ రాష్ట్ర మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్‌ను ఆ సంస్థ ప్రతినిధులు ఆహ్వానించారు. శుక్రవారం నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రావూస్ విద్యాసంస్థల అధినేత ఎ.ఎమ్.వి. అప్పారావు, ప్రిన్సిపాల్ సుంకన్న మంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 30వ తేదీ 9 గంటలకు స్థానిక ఎల్.కె.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో ఈ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు : వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/మిర్యాలగూడ/డిసెంబర్ 26:** రావులపెంట మూసి నుండి శుక్రవారం మధ్యాహ్నం ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను వేములపల్లి పోలీసులు పట్టుబడి చేసినారు. ట్రాక్టర్ యజమానుల వివరాలు TS05E 1931 యజమాని తంగేళ్ల రవీందర్ రెడ్డి, రావులపెంట, డ్రైవర్ గుంజ నాగరాజ్, రావులపెంట 2. ఉత్తర్ల సైదయ్య రావులపెంట, ఇద్దరి కేసు నమోదు చేసినట్లు వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 26:** ఇంద్రపాలనగరం. హరిదాస్ కళాకారుడు మృతిచెందడం తో ప్రగాఢ సానుభూతి తెలిసిన సర్పంచ్:గ్రామానికి చెందిన తెల్కలపల్లి చిన్న మారయ్య(దాసరి) సంక్రాంతి పండుగ కు హరిదాస్ కీర్తనలు చేస్తూ అందరిని తన హావభావాలతో ఎప్పటికి మర్చిపోలేని ముద్ర వేసిన కళాకారుడు నిన్న రాత్రి మరణించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని.గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.యువనాయకులు లి సింగణబోయిన గణేష్ మృతునిలి కుటుంబానికి 5000/-రూపాయల ఆర్థికసాహాయాన్ని అందించారు.గ్రామం లోని పలువురు సీనియర్ నాయకులు మృతుదేహాని సందర్శించి గొప్ప కళాకారుని కోల్పోయామని తమ సానుభూతి తెలియచేసారు.

## మాజీ ఎంపీటీసీ గొరిగే నరసింహ మృతుదేవానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 26:** ఈరోజు రామన్నపేట మండల కేంద్రంలో రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎంపీటీసీ 1 మాజీ ఎంపీటీసీ గొరిగే నరసింహ అకస్మాత్తుకంగా గుండెపోటుతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి నివాసం వద్దకు వెళ్లి మృతదేవానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. నరసన్న కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి జడ సంతోష్ మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు బత్తుల వెంకన్న కూనూరు ముత్తయ్య నాయకులు కాటేపల్లి యాదయ్య మిర్యాల మల్లేశం బొడ్డు అల్లయ నల్ల సైదులు బాసాని రాజు ఎండి మోసబ్ సుర్వి సత్తయ్య యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆకృతి దంత వైద్యశాల ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 26:** షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకృతి దంత వైద్యశాలను మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందిస్తూ, నిత్యం అందుబాటులో ఉండి సేవాభావంతో పని చేయాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఆకృతి దంత వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిని హాస్పిటల్ యాజమాన్యం శాలువతో సన్మానించి, పూలమొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా ప్రారంభమైన ఈ దంత వైద్యశాల ద్వారా షాద్‌నగర్ పట్టణ ప్రజలకు ఆధునిక దంత చికిత్సలు అందుబాటులోకి రానున్నా యని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రముఖులు, స్థానిక నాయకులు మరియు ఆకృతి దంత వైద్యశాల యాజమాన్యం సభ్యులు పాల్గొన్నారు.

## పేదప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగ



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 26:** పేదప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని మాజీ సర్పంచ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు అన్నారు. శుక్రవారం రూపక సంఘ పరిధిలోని 9వ.వార్డు పరిధిలో వంగవీటి మోహన రంగా 38వ వర్ధంతిని పురస్కరించుకొని రంగా చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 జులై 4న కృష్ణా జిల్లాలోని ఉయ్యూరు లో జన్మించిన రంగా బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా అలుపెరుగని పోరు సాగించారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా ఎన్నో ప్రజా ఉద్యమాలు నడిపి సామాన్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.రంగా పోరాట స్ఫూర్తి నాటి కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవానికి నాంది పలికిందన్నారు. ఇరవైనాలుగుగంటలూ ప్రజల కోసమే బ్రతికిన రంగా ప్రజాప్రతినిధిగా అసెంబ్లీలో అడుగుపెట్టగానే అప్పటికే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కొంతమంది నేతల్లో గుబులు మొదలైందన్నారు. తమ నియంతృత్వానికి ఆధిపత్యానికి అడ్డుగోడగా నిలిచిన రంగాను అంతమొందించకుంటే తమ భవిష్యత్తుకు భరోసా లేదని గ్రహించిన ప్రత్యర్థులు ఆ మహనీయుని హత్యకు కుట్ర పన్నారన్నారు. అడుగడుగునా అన్యాయానికి గురవుతున్న ప్రజల గొంతుకగా మారి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం బిగించిన వీరయోధుడని కీర్తించారు. రంగా ప్రాబల్యాన్ని అడ్డుకునేందుకు పేదప్రజల ఇళ్ల పట్టాల కోసం నిరాహారదీక్ష చేస్తున్న క్రమంలో భక్తుల ముసుగులో వచ్చి 1988లో సరిగ్గా ఇదేరోజు తెల్లవారు జామున అత్యంత పాశవికంగా హత్య చేశారన్నారు. పేద ప్రజలు తమ గుండెల్లో గూడుకట్టుకున్న ఒక విప్లవాగ్నిని లేకుండా చేశారు కానీ ఆ విప్లవం రగిల్చిన పోరాట స్ఫూర్తి, తెగింపు సూర్యచంద్రులున్నంత వరకూ అణగారిన వర్గాల్లో ప్రజ్వరిల్లుతూనే ఉంటుందన్నారు. ఉన్నతవర్గాల చేతిలో బలవుతున్న ప్రజల అభ్యున్నతి కోసమే బ్రతికిన రంగా ఎప్పటికీ చిరస్మరణీయుడని కొనియాడారు. డబ్బు, అధికారమదంతో శ్రమజీవుల రక్తాన్ని జలగల్లా పట్టిపీడిస్తున్న జాతి విద్రోహశక్తులను చీల్చి చండాడిన రంగా జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని అన్నారు.బడుగుబలహీన వర్గాల కోసం బలిదానం చేసి మూడున్నర దశాబ్దాలు కావొస్తున్నా ఆ మహనీయుడు జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, గుగులోత్ రాములు నాయక్, గండు మురళి, గంగాధరి బాలరాజు, కృష్ణ, నవీన్, జయ్యారం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌లకు సన్మానం

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 26:** నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకమడలి సభ్యుల సన్మాన జరగనుందని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 09:50 నిమిషాలకు నియోజకవర్గ కేంద్రంలోని ఆర్తి గార్డెన్ లో (ఇల్లందు రోడ్డు) నందు నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ పాలక వర్గానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ల చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం ఉంటుంది తెలిపారు. ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచ్లు ,ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



## గొరిగే నరసింహ మరణం ఏఐటీయూసీకి హమాలీ సంఘానికి తీరని లోటు..




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 26:** సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.. రావన్నపేట మాజీ ఎంపీటీసీ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే నరసింహ అకాల మరణం ఏఐటీయూసీకి మరియు సివిల్ సప్లై హమాలీ యూనియన్ కు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. ఈరోజు రావన్నపేటలో గొరిగే నర్సింహ మృతదేహాశీ పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి దామోరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లానుండి దాదాపు 30 సంవత్సరాలుగా సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసే యాదాద్రి భువనగిరి జిల్లా వేరుపాటు అయిన తర్వాత కూడా సంఘానికి జిల్లా కార్యదర్శి పనిచేస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించారని నర్సింహా ఏఐటీయూసీ మరియు హమాలి యూనియన్ పట్ల నిబద్ధతతో ఉండేవారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లయ హమాలీలు తమ ఎగుమతి దిగుమతి పనులను నిలుపుదల చేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి ఉట్కూరి నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మండల అధ్యక్షులు బత్తుల సత్యం ప్రధాన కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, గౌరవంతల శ్రీనివాస్ , నల్గొండ హమాలి యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకన్న , జగన్, స్వామి, తదితరులు జిల్లా వ్యాప్తంగా ఉన్న హమాలీలు పాల్గొన్నారు

## కొత్త జీఓతో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదు

- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అక్రెడిటేషన్ మార్గదర్శకాలు వృత్తిపరమైన జర్నలిస్టులను నష్టపర్చవని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసారు. సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించడంతో పాటు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు యోచిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వపు అక్రెడిటేషన్ ఉత్తర్వులు ఉర్దూ జర్నలిస్టుల పట్ల అనుసరించిన వివక్షతను, చిన్న పత్రికల పట్ల చూపిన చిన్న చూపును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిన అంశాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు. ఈ నేపథ్యంలోనే వాటిని కొత్త జీఓలో మార్పు చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. నూతన జీఓపై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను వెల్లడిస్తూ, వక్రీకరిస్తూ సంక్షేమ చర్యలు విలేకరులకు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేసారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ ఇవి వర్తిస్తాయని ఆయన స్పష్టం చేసారు. ఈ విషయాలపై అవసరమైతే వివరణ కొరవచ్చని ఆయన సూచించారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యల పట్ల ముఖ్యమంత్రితో, సమాచార శాఖ మంత్రితో ఎప్పుడైనా మాట్లాడడానికి అవకాశాలు ఎలాగూ ఉంటాయన్నారు. ఇందుకు విరుద్ధంగాఓ రాజకీయ ఎత్తుగడతో కొన్ని శక్తులు ఆందోళన చేయాలని తలపెట్టడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పట్ల, వారి సమస్యల పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వాన ఉన్న ప్రజా ప్రభుత్వం సానుకూల పరిష్కారానికి వెళ్తుంది తప్పా, గత ప్రభు త్వం మాదిరిగా వివక్షత చూపే అవకాశమే లేదని ఆయన తెలిపారు. నూతన జీఓపై పనిగట్టుకొని కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని విశ్వసించరాదని వర్కింగ్ జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.

## కవ్వింపు చర్యలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదు: కాంగ్రెస్ నాయకులు కందుకూరి రజినీకాంత్



రాజకీయంగా ఎదురుకునే దమ్ము లేక చిల్లర రాజకీయాలు చేస్తూ కవ్వింపు చర్యలకు తెర లేపుతున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు,టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ కందుకూరి రజినీకాంత్ అన్నారు. హన్మకొండ లోని గోపాలపూర్ 56వ డివిజన్ కాంతయ్య నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు అక్కసుతో, ఉద్దేశ్యపూర్వకంగా చింపి తొలగించారని పేర్కొన్నారు. నన్ను రాజకీయంగా ఎదురుకునే దమ్ములేక ఇటీవల వలస వచ్చిన కొందరు వలసవాధులు ఈ దుశ్చర్యకు ఒడికట్టారని ఆరోపించారు.మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ కోసం పనిచేస్తున్న మాపై స్వార్థంతో పార్టీలో చేరిన వలసవాదుల అరాచకాలు కార్యకర్తలు గమనిస్తున్నారని తెలిపారు. డబ్బు అహంకారంతో దళితులను రాజకీయంగా అణిచివేయాలని చూస్తే డివిజన్ ప్రజలు తరిమికొట్టె పరిస్థితి వస్తదని మండిపడ్డారు.దౌర్జన్యంగా ఫ్లెక్సీలు చింపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.ఇలాంటి రాజకీయ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దలను కోరినట్లు తెలిపారు. ఇలాంటి రెచ్చగొట్టే పనుల వల్ల స్థానికంగా శాంతి భద్రతలకు ఇబ్బంది కలుగుతున్నారు.పోలీసులు ఫ్లెక్సీలు చింపిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిన్నారపు రాజు,కందుకూరి మహేందర్, శ్రీనాథ్,కందుకూరి ప్రవీణ్, మహేష్, గొర్రె సతీష్,గిన్నారపు చందు, ఇమ్మడి కర్ణాకర్,ఇమ్మడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జై కిసాన్ అనే మాట నేడు ఓట్టి మాటగానే మిగిలిపోయింది





•మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ గుడిపూడి నవీన్ రావ్ •సూర్యాపేటలో కూర్చుని మాట్లాడటం కాదు పబ్లిక్‌లోకి రండి •రైతులకు యూరియా కొరతలేదు అంటూ అబద్ధపు మాటలు సరికావు •ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు రానున్న రోజుల్లో తగిన బుద్ది చెప్తారు



**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 26:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారంటూ మండిపడ్డ డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ డోర్నకల్ నియోజకవర్గ ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే రామ్ చందర్ నాయక్ రైతులకు యూరియా కొరత లేదని రైతులు ఎలాంటి ఇబ్బందులు పడటం లేదని పచ్చి అబద్ధపు మాటలు మోసపూరిత మాటలు మాట్లాడడం సరికాదన్నారు ప్రజలకు అందుబాటులో లేకుండా ఎక్కడో హైదరాబాదులో కూర్చుని సూర్యాపేటలో కూర్చుని మాటలు చెబితే సరిపోదు పబ్లిక్ లోకి వచ్చి చూస్తే రైతుల బాధలు వారి గోసలు తెలుస్తాయన్నారు రైతులంటే పేదవారు అమాయకులు చదువు లేని వారే ఎక్కువ శాతం ఉంటారు అన్నారు రైతులకు యూరియా అందివ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హరిగోశలు పెడుతుంది అన్నారు ఇది సరిపోదన్నట్టు మళ్లీ కొత్తగా యాప్ తీసుకొచ్చి రైతుల నెత్తిన రుద్దారు రైతులకి యాప్లో బుక్ చేసుకోవడం ఇవన్నీ ఎలా తెలుస్తాయి మా గవర్నమెంటులో ఆటో డ్రైవర్ కి పైసలు ఇచ్చి యూరియా బస్తాలు తీసుకురా అంటే తీసుకొచ్చి ఇంటి ముందు వేసేవారు అన్నారు అలాంటి పరిస్థితి నుండి ఈరోజు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఎలాంటి పరిస్థితి వచ్చిందో ప్రజలందరూ ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది అన్నారు అందుకే ప్రజలకు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత వచ్చింది చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఆల్రెడీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారు అన్నారు రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికల్లో అధిక స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవాసం చేసుకుంటుంది అన్నారు రైతులందరూ బాధపడవలసిన అవసరం లేదు రెండు సంవత్సరాలు గడిస్తే రానున్నది మళ్ళీ టిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. స్థానిక ఎమ్మెల్యే హైదరాబాదులో పర్య టనలు తగ్గించి ప్రజలకు అందుబాటులో ఉండడం నేర్చుకోండి అన్నారు

# వేంకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి







**తొలి అక్షరం/మహబూబాబాద్ డిసెంబర్ 26:** ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేయాలని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారుడు, మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గతంలో మహబూబాబాద్ శాసనసభ్యులుగా ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారునిగా వేం నరేందర్ రెడ్డి చేస్తున్న సేవలు ప్రజలకు ఇంతగానో ప్రయోజనకరంగా ఉంటున్నాయని కొనియాడారు. వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారునిగా ఉంటూ తన వద్దకు వచ్చే ప్రజా ప్రతినిధులను, అధికారులను,పార్టీ నాయకులను, కార్యకర్తలను,ప్రజలను మంచి మనసుతో ఆదరిస్తూ వారి కష్టసుఖాల్లో ధైర్యపరుస్తూ ప్రతి సమస్యను పరిష్కరించడంలో సహకరిస్తున్న మహానేతని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిన మహానేతని, అలాంటి మహా నాయకునికి భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖలీల్, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రగతి పథంలో తనదైన ముద్ర వేస్తూ, ముఖ్యమంత్రి కి అండగా ఉంటూ, రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నదార్శనిక నాయకులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ శాసనసభ్యులు గౌ శ్రీ డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ గారు మాట్లాడుతూ.. వేం నరేందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మన ప్రాంతంలో పుట్టి, ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రి సలహాదారుగా ఎదగడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజల పక్షాన కమ్యూనిస్టు పోరాటం కార్పొరేట్ దోపిడీ, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 26:** నిత్యం ప్రజల ప్రక్షాళ కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి విజయ సారథి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఆవిర్భావ దినోత్సవం జిల్లా కేంద్రం లోని సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వందలాది మందితో సిపిఐ జిల్లా కార్యాలయం నుండి పట్టణంలో భారీ శతాబ్ది ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బాణాసంచా కాల్చుతూ బ్యాండ్, ఆటపాటలతో పట్టణంలో కథం తొక్కారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ప్రజల కోసం ఉద్యమిస్తుందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి కార్పొరేట్ శక్తులకే ఊడిగం చేస్తూ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తుందని విమర్శించారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు ఆదాని, అంబానీ లకే మోడీ అప్పజెప్పి ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేట్ పరం చేస్తూ ప్రజల్ని సమస్యలను గాలికి వదిలేసాడన్నారు, దేశంలో అల్లర్లు సృష్టిస్తూ మతోన్మాదం వైపు భారతదేశాన్ని నడిపిస్తున్నాడన్నారు. ఈ దేశంలో బిజెపికి వ్యతిరేకంగా ప్రజలకు మద్దతుగా 100 సంవత్సరాల కలిగిన సిపిఐ ప్రజల కోసం రాబోవు కాలంలో ఉద్యమిస్తుందన్నారు. మోడీ గద్దె దింపే వరకు ప్రతిన భూమి కామ్రేడ్స్ అందరూ కదంతో కి పోరాడుతామని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నాడు స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన చరిత్ర అనేకమంది కమ్యూనిస్టుల త్యాగాలు దేశంలో ఉన్నాయన్నారు. ఒకవైపు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మరోవైపు నిరుపేదల పక్షాన పోరాటం చేశామన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమం జిల్లా ఉద్యమం మున్సిపాలిటీ సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా జనవరి 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల మందితో సిపిఐ 100 సంవత్సరాల ముగింపు శతాబ్ది సభ నిర్వహిస్తున్నామని 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని లక్షలాది మందితో కదంతో కి ప్రతిభని మోడీని గద్దె దింపే వరకు కమ్యూనిస్టుల పోరాటం ఆగదన్నారు. కమ్యూనిస్టులను ఎంత అనగదొక్కినా కెరటంలా విరుచుకుపడి బిజెపి మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం లో జరిగే



బహిరంగ సభకు వేలాది మంది కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, కట్లోజు పాండురంగ చారి, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, తండ సందీప్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, బానోత్ లింగ్యానాయక్, జలగం ప్రవీణ్, కేదాసు రమేష్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, కొమ్ము నారాయణ, ఎండి మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ దేవస్థానాన్ని సందర్శించిన తెలంగాణా రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి దంపతులు





తెలంగాణా రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి దంపతులు శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని సందర్శించారు.ఆలయానికి విచ్చేసిన అడ్వకేట్ జనరల్ దంపతుల కు దేవాలయ అర్చకులు,అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ సి.ఐ కరుణాకర్ తదితరులు ఉన్నారు.అమ్మవారికి దర్శించుకున్న ప్రముఖులలో సౌత్ సెంట్రల్ రైల్వే సిసి.సి.ఎం. ఇతి పాండే తదితరులన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి సౌకర్యం ప్రసాదలు తదితర ఏర్పాట్లు దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న,గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి,ఓరుగంటి పూర్ణచందర్,బింగి సతీష్,అనంతుల శ్రీనివాస్ లు పర్యవేక్షించారు. శుక్రవారం,వరుసగా సెలవులు రావడంతో భక్తులు దేవాలయమునకు పోటెత్తారు.

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

• ఆకృతి డెంటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయకుమార్



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 26:** షాద్‌నగర్‌లో కొత్తగా ప్రారంభమైన ఆకృతి డెంటల్ హాస్పిటల్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయకుమార్ హాజరై, హాస్పిటల్ సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... షాద్‌నగర్ ప్రజలకు ఇకపై అధునాతన దంత వైద్య సేవలు స్థానికంగానే అందే అవకాశం కల్పించడం గొప్ప విషయమని కొనియాడారు. దంత ఆరోగ్యం పట్ల ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి సరసమైన రేట్లలో చికిత్సలు అందేలా చూడాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు.ఇప్పటివరకు చిన్న దంత సమస్యలకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిన పరిస్థితి మారనుందని, ఇక్కడే అన్ని రకాల ట్రీట్‌మెంట్లు లభించడం అత్యంత ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం లో భాగంగా హాస్పిటల్ యాజమాన్యం ఏసిపి, సీఐలను శాలువాలతో సత్కరించి, పూల మొక్కలు బహూకరించారు.

# రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించిన కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 26:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రూప్సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో రాకపోకలకు అంతరాయం గా ఉన్నటువంటి చెట్లను జెసిబి తో తొలగించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దస్రూ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఈ గ్రామ ప్రజలు నమ్మకంతో గెలిపించినందుకు వారందరికీ కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతామని ఇలాంటి అభివృద్ధి పనులు మరెన్నో చేస్తామని అన్నారు దాదాపుగా ఎఫ్డిఆర్ ద్వారా 1,20,000 వర్క్ ను ఈ తండాలో చేయడం జరుగుతుంది అన్నారు ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి సర్పంచ్ బోడబద్రు ఉపసర్పంచ్ లింగా నాయక్ కొంపల్లి సురేందర్ రెడ్డి దస్రూ నాయక్ భూలోకపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/హనంకొండ:** సంఘ వెంకట్రాజ్యం ఆధ్వర్యంలో హనంకొండలో ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు హన్మకొండ వారి స్వగృహంలో జరపడం జరిగింది ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి సీనియర్ కాంగ్రేసు నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై బర్తుడే కేకును కట్‌చేసారు ఈ జన్మదిన వేడుకల్లో ఐయన్‌టియుసి జిల్లా అద్యక్షులు కూర వెంకట్,డాక్టర్ పిల్లి సాంబశివరావు,మార్క విజయ్,తోట వెంకన్న,రేవూరి రణధీర్‌రెడ్డి బుచ్చిరెడ్డి,పంజాల జ్ఞానేశ్వర్,దబ్బుట రమేశ్,కీర్తి జయంత్,జంట దేవేందర్ రెడ్డి,ఈశ్వర చారి పాల్గొన్నారు.

# మేడారం జాతరకు తొర్రూర్ నుంచి ప్రత్యేక బస్సులు

- తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 26:** మేడారం జాతరకు తొర్రూరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈనెల 28 నుంచి వారం రోజులపాటు 100 బస్సులు మేడారం జాతరకు నడుపుతున్నట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటలకు తొర్రూరు బస్టాండు నుంచి బయలుదేరుతాయని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో టిక్కెట్ కౌంటర్లు ఏర్పాటు చేశామని, భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. అద్దె వాహనాలు గద్దెలకు దూరంలో నిలుపుతారని, కానీ ఆర్టీసీ బస్సులు మాత్రం సమ్మక్క సారక్క గద్దెల వరకు వెళ్తాయని తెలిపారు. మహాలక్ష్మి పథకం మహిళలకు వర్తిస్తుందని, మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొర్రూరులో బయలుదేరిన బస్సులు వర్ధన్న పేట, వరంగల్, ములుగు, పస్రా మీదుగా మేడారం చేరుకుంటాయని తెలిపారు. భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సంస్థ అభ్యున్నతికి సహకరించాలన్నారు.

# జాతీయ సాహిత్య పరిషత్ మహబూబాద్ జిల్లా శాఖ అధ్యక్షులుగా కస్తూరి పులేందర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 26:** తొర్రూరు మండల కేంద్రానికి చెందినకవి,నటులు కస్తూరి పులేందర్ నుజాతీయ సాహిత్య పరిషత్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ ప్రాంత శాఖ అధ్యక్షులువడ్లూరి ఆంజనేయ రాజు ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా అధ్యక్షులు కస్తూరి పులేందర్ మాట్లాడుతూ నాపై విశ్వాసంతో జాతీయ సాహిత్య పరిషత్ మానుకోట జిల్లా శాఖ అధ్యక్షులుగా నియమించినవడ్లూరి ఆంజనేయ రాజు, నియామకానికి సహకరించిన ఆచార్య ఉస్మానియ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప,ప్రాంత ప్రధాన కార్యదర్శి మావుదూరి సూర్యనారాయణమూర్తి,సామల కిరణ్, బండిరాజుల శంకర్ లకు కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లాలో పూర్తిస్థాయిలో కమిటీ వేసి, జాతీయవాద సాహిత్యాని కృషి చేస్తానని తెలియజేశారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగలి ఘనంగా వంగవీటి రంగ 37వ వర్ధంతి వేడుకలు

**తొలి అక్షరం/ఆళ్ళగడ్డ:** ప్రజల హక్కుల కోసం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడిన ధీరుడు, రాజకీయాల్లో విలువలు, ధైర్యం, నిబద్ధతలకు ప్రతీకగా నిలిచిన నాయకుడు వంగవీటి మోహనరంగ వర్ధంతి సందర్భంగా ఆశయాలను స్మరించుకుంటూ ఆళ్ళగడ్డ నియోజకవర్గం రంగా-రాధా మిత్రమండలి అధ్యక్షులు బావికాడి గుర్రప్ప ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ అన్యాయానికి ఎదురు నిలిచి, ప్రజల పక్షాన నిస్వార్థంగా నిలబడిన రంగా త్యాగం ఎప్పటికీ మరువలేనిదని తెలియజేశారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, వీరయ్య, చిన్న పెద్దయ్య, దూలం చైతన్య, ఉన్నారు.

# బొందల మయమైన డోర్నకల్ ఎమ్మెల్యే దత్తత గ్రామం గుండెపుడి



- దత్తత గ్రామానికి కనీసం రోడ్డే దిక్కులేదు అంటూ మండి పడుతున్న గ్రామస్తులు
- స్థానిక ఎమ్మెల్యే గెలిచిన కాడ నుండి ఇప్పటివరకు జాడలేడు
- గెలవక ముందు ఒకసారి వచ్చిండు మొన్న స్థానిక ఎన్నికల కోసం మరొకసారి వచ్చిండు తప్ప
- ప్రజల కోసం ప్రజల బాధక సాధకాల కోసం మాత్రం ఏనాడూ రాలేదు



**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 26:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ప్రజలందరూ ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పట్ల పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న పరిస్థితి స్వయంగా ప్రస్తుత ఎమ్మెల్యే దత్తత తీసుకున్న గ్రామంగా పేరు పొందిన గుండెపుడి అలాంటి గ్రామానికి కనీస సదుపాయం రోడ్డు సరిగ్గా లేదు మొత్తం గుంతలమయం టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి మీకు ఏమీ చేయలేదు నేను గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అంటూ మాయ మాటలు చెప్పి మీ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్న అభివృద్ధి చేస్తా అని చెప్పి కనీసం గెలిచిన కాడ నుండి ఇప్పటివరకు జాడలేదు అంటూ గ్రామస్తులు నాయకులు మండిపడుతున్న పరిస్థితి మాజీ ఎమ్మెల్యే రిత్యా నాయక్ అధికారంలో ఉన్నప్పుడు కూడా మా గ్రామంలో కాంగ్రెస్ పార్టీని లీడ్ లో ఉండేది అలాంటిది ఈరోజు ఈ పరిస్థితి వచ్చింది అంటే దీనికి కారణం ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ నాయకులే ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల కోసం గ్రామానికి వచ్చారే తప్ప ప్రజలపై ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి ఏమాత్రం లేదు అన్నారు అలా ఉండి ఉంటే ఎన్నికల కోసం కాకుండా మా కోసం వచ్చేవారు అన్నారు మిమ్మల్ని నమ్మి మా గ్రామం మొత్తం ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాం అన్నారు ఆ ప్రేమ అభిమానాలను డోర్నకల్ ఎమ్మెల్యే గారు మీరు ఎప్పటికీ దూరం చేసుకోవద్దు మా గ్రామానికి రోడ్డు వేసి మిమ్మల్ని గెలిపించినందుకు మీరు మా గ్రామ ప్రజల రుణం తీర్చుకోండి అన్నారు స్థానిక నాయకులు పేరుకే ఉన్నారు తప్ప మా సమస్యలు మీ దగ్గర చెప్పడంలో పూర్తిగా విఫలమయ్యారు అంటూ గ్రామస్తులు మండిపడ్డారు దాని ఫలితమే ఈరోజు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అధికారంలోకి రావడం అన్నారు ఎమ్మెల్యే ఎలక్షన్లో 700 కు పైచిలుకు మెజారిటీ వచ్చిన గ్రామం ఈరోజు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓడిపోవడం అంటే దానికి కారణం గ్రామ నాయకుల పనితీరు అలాగే 100% స్థానిక ఎమ్మెల్యే గ్రామాన్ని పట్టించుకోకపోవడం అన్నారు ఇకనైనా దయ తలచి మా గ్రామాన్ని పట్టించుకోండి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లండి తక్షణమే మా రోడ్డు సమస్యను తీర్చండి అంటూ డిమాండ్ చేశారు.

# నేను గరీబ్ ఎమ్మెల్యేనే... మీ ఓట్లతో వచ్చిన జీతం పేదల సేవకే...

### 25 వేల మందికి ఆలియా సుల్తానా శిక్షణ అందించడం అభినందనీయం

### 200 మందికి సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 26:** నేను గరీబ్ ఎమ్మెల్యేనే... అందుకే మీతో పాటే ఉన్నాను. మీరంతా ఓటేస్తేనే ఎమ్మెల్యేగా జీతం నాకు వస్తుంది. మీకు లేని ఆ జీతం నాకెందుకు? ప్రతి పైసా సమాజ సేవకు, పేదల అవసరాలకే వినియోగిస్తున్నానంటూ హృదయాన్ని తాకే మాటలతో ప్రజల మధ్య తన స్థానాన్ని మరింత బలపరిచారు. ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సయ్యద్ సుల్తాన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఫెమినా మహిళా సేవ మండలి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఫ్యాషన్ డిజైనింగ్, బోటిక్ వంటి ఆదాయోత్పాదక కోర్సుల్లో శిక్షణ పొందిన 200 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఆలియా సుల్తానా సేవలను ఎంతగానో ప్రశంసించారు. మహిళల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆమె చేస్తున్న కృషి అభినందనీయం. స్వయం ఉపాధి కోర్సుల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన పొందాలి. ఆమె సేవలు సమాజంలో బేస్‌లెస్‌గా నిలిచాయని అన్నారు. 25 ఏళ్ల క్రితం ఆలియా సుల్తానా తన వద్దకు వచ్చి 5 కుట్టు మిషన్లు కావాలని అడిగినప్పుడు వెంటనే 25 వేల రూపాయలు అందజేసిన ఘటనను గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే, ఇలాంటి చిన్న సహాయాలే పెద్ద మార్పులకు దారితీస్తాయని భావోద్వేగంగా చెప్పారు. ఆలియా సుల్తానా మాట్లాడుతూ...ఇప్పటివరకు 25 వేల మంది మహిళలు మా వద్ద శిక్షణ పొందారు. షాద్‌నగర్ ప్రాంతంలోనే 300 మంది బ్యూటీ పార్లర్, 2000 మంది బోటిక్ కోర్సులు పూర్తి చేసి స్వయం ఉపాధి పొందారు. 150 రకాల ఆదాయోత్పాదక కోర్సులు అందిస్తున్నామని వివరించారు. మైనారిటీ వెల్ఫేర్ ద్వారా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తాం. అంజుమన్ కమ్యూనిటీ హాల్ కోసం కోటి రూపాయల నిధులు సిద్ధంగా ఉన్నాయి. స్వయం ఉపాధి నేర్చుకున్న మహిళలకు జాబ్ వర్క్ అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేసే లక్షణాన్ని అలవర్చుకోవాలి. మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజం బలపడుతుందంటూ ఎమ్మెల్యే మాటలు మహిళల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. పేదరికం నుంచి ఎదిగి, ప్రజల మధ్యే ఉంటూ ప్రజాసేవ చేస్తున్న ఎమ్మెల్యే తీరుపై ప్రశంశాల వర్షం కురిపించారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉంటే సమస్యలు త్వరితగతిన పూర్తయితాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా, కాంగ్రెస్ నాయకులు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, ఎండి ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు.

# గురువుల ఆశీర్వాదం తీసుకున్న నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్లు..





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 26:** ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచులుగా ఉపసర్పంచులుగా ఇతర హోదాలలో గెలుపొందిన తన కళాశాలలో చదువుకున్న శిష్యులను సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ. కరుణాకర్. ఈ సందర్భంగా వారికి సూచనలు చేసిన సీనియర్ కాంగ్రెస్ లీడర్ బాదేపల్లి సిద్ధార్థ. తరగతి గదిలో బోధనలు నేర్పిన గురువు ప్రస్తుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ. కరుణాకర్ నూతనంగా ఎన్నికైన సర్పంచులు మరియు డిప్యూటీ సర్పంచులను తన ఇంటికి రప్పించుకొని ఆదిత్యం ఇచ్చి వారిని సన్మానించి గ్రామ సర్పంచులు గా ఎన్నికైన మీరు గ్రామంలో కుల మత వర్గ బేధం లేకుండా అందరినీ సమాన దృష్టితో, ప్రజా సేవతో గ్రామంలోని సమస్యలు తీర్చి, గ్రామంలోని యువతను, మహిళలు మరియు వృద్ధులను వారిపై ప్రత్యేక దృష్టి వహించి సమస్యలు పరిష్కరించాలని. గ్రామంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనల దిశగా అవకాశం కల్పించి ప్రోత్సహించాలని, గ్రామంలో తాగునీరు సాగునీరు పారిశుధ్య వ్యవస్థను అందుబాటులో ఉంచాలని, గ్రామీణ విద్యను పటిష్ట పరచాలని, గ్రామంలో బెల్ట్ షాపులను బందు చేయించాలని, చెడు దారిలో వెళ్తున్న యువతను సన్మార్గంలో నడిపించాలని. నేటి సమాజానికి అనుకూలంగా సాంకేతికపరమైన అవసరాలు ఏమైనా వాటిని సమకూర్చుకోవాలని మరుదప ఎలక్షన్ల వరకు మంచి పేరు తెచ్చుకోవాలని ప్రజల ప్రేమాభిమానాలతో గెలవాలని, మధ్యము బిర్యాని పైసలకు ప్రజలను బానిసలను కాకుండా అభివృద్ధికి పట్టం కట్టే వారిగా వారిని తీర్చిదిద్దాలని, మానవసేవయే మాధవ సేవగా భావించి మీ యొక్క విధులను నిర్వహించాలని గురువుగా ఉపదేశం చేశారు. సన్మాన గ్రహీతలు సర్పంచులుమూడవ శ్రీను నాయక్, సర్పంచ్( దేవుని బండ తండా). నరేష్ రానా, సర్పంచ్ ( చింతగూడెం), గోపాల్ రెడ్డి, సర్పంచ్ (అయ్యవారిపల్లి),లలిత మల్లేష్ ,సర్పంచ్ (దేవునిపల్లి), పావని శివ మొగిలి, సర్పంచ్( చెగిరెడ్డి ఘనపూర్),వేణు సర్పంచ్( వీరన్న పల్లి -బాలనగర్), ఉప సర్పంచ్లు అమీర్ ఉపసర్పంచ్( నిడద వెల్లి). బాదావత్ శ్యామ్ లాల్ ఉప సర్పంచ్( దేవుని బండ తండా)శ్రీను నాయక్ ఉప సర్పంచ్ (తూర్పు గడ్డ తండా), రాజు నాయక్ ఉప సర్పంచ్( గిరాయి గుట్ట తండా), ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బూర్గుల రఘు, రాము గోర్ల, పోమాల పద్మారావు ఉన్నారు.

# కౌన్సిలర్ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి..

### బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్..

### షాద్ నగర్ కార్యవర్గ సమావేశంలో బీసీ నాయకుల డిమాండ్ సీట్ల కేటాయింపు విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలుస్తాం



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 26:** మున్సిపాలిటీలో త్వరలో జరగబోయే కౌన్సిలర్ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర అప్ప డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజకీయ ప్రాధాన్యత పెంచాలని, వారిని చైతన్యవంతంగా ముందుకు నడిపించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లి బీసీలకు న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాజకీయంగా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన సీనియర్ మహిళా నాయకురాలు జక్కుల జలజ, స్రవంతి రాజ్, భాగ్యలక్ష్మి గౌడ్, మేకల వెంకటేష్, తంగడపల్లి శంకర్, చందులాల్ జమాల్పూర్, మొగిలేటి నరసింహ తదితరులు అభిప్రాయపడ్డారు.

# మీ వైద్య సేవలు అమోఘం...: సీనియర్ జర్నలిస్ట్ లక్కాకుల రమేష్




**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 26:** ప్రైవేట్ ఆసుపత్రులంటే ఖర్చుల భయం ప్రజల్లో ఉండే పరిస్థితుల్లో, ఆకృతి డెంటల్ ఆసుపత్రి సేవలు నిజంగా అభినందనీయమని సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్ అన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన ఆకృతి డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొని నిర్వాహకులు మోహన్, భాగ్యశ్రీ దంత వైద్యురాలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...సామాన్యుడికి కూడా భారం కాకుండా నాణ్యమైన చికిత్సలు అందిస్తూ ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఈ సంస్థ మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుతూ... మొదటి రోజునుంచి ప్రజాసేవే మా లక్ష్యం అనే నినాదంతో పనిచేస్తున్నామని, ప్రతి రోగికి సమానంగా శ్రద్ధ తీసుకుంటూ ఆధునిక సాంకేతిక పరికరాలతో చికిత్సలు అందిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా సేవలను విస్తరించనున్నట్లు వెల్లడించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్ కు పూల మాలలు శాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# ధరల సెగ.. నేరాల దగ

- ఆర్థిక భారంతో పెరుగుతున్న అక్రమాలు
- డా. జితేందర్ రావు ఆందోళన

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్26:** నిత్యం పెరుగుతున్న నిత్యావసరాలు, బంగారం, వెండి ధరలు సామాన్యుడి నడ్డి విరవడమే కాకుండా సమాజంలో నేరాల పెరుగుదలకు ప్రధాన కారణమవుతున్నాయని సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టివైజెఎఫ్) అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల పేర్కొన్నారు. ఆర్థిక భారం పెరగడం వల్ల సమాజంలో ఒత్తిడి పెరిగి, అది నేర ప్రవ ృత్తికి దారితీస్తోందని ఆయన హెచ్చరించారు. **యువతలో పెరుగుతున్న నిరాశ:** ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు బలహీన వర్గాలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. **నిరుద్యోగత:** ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత నిరాశకు లోనవుతున్నారు. **ఆర్థిక ఇబ్బందులు:** కనీస అవసరాలు తీరని స్థితిలో దొంగతనాలు, సైబర్ నేరాల వంటి అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారు. **వ్యవస్థాగత లోపాలు:** న్యాయ వ్యవస్థలో జాప్యం, నైతిక విలువల క్షీణత పరిస్థితిని మరింత జటిలం చేస్తున్నాయి. **ప్రభుత్వం దృష్టి సారించాలి:** చిన్న చిన్న దొంగతనాల నుంచి సంఘటిత నేరాల వరకు పెరుగుతుండటం సామాజిక స్థిరత్వానికి ప్రమాదకరమని డా. తనుగుల అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం కేవలం ధరల నియంత్రణపైనే కాకుండా, ఉపాధి కల్పన, చట్ట అమలు వ్యవస్థలను బలోపేతం చేయడంపై సమగ్ర ద ృష్టి సారించాలని సూచించారు. ఆర్థిక అసమతుల్యత కేవలం మార్కెట్లకే పరిమితం కాదు అది నేరుగా శాంతిభద్రతల మీద ప్రభావం చూపుతుంది అని ఆయన స్పష్టం చేశారు. తక్షణమే సంస్కరణలు చేపట్టకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.



# చనిపోయినా ఒంటరిని చేయని పార్టీ.. కార్యకర్త కుటుంబానికి గుండెతో అండగా నిలిచిన శ్రీరామగిరి బీఆర్ఎస్

- ప్రమాదంలో మృతి చెందిన హెచ్. యాకయ్య కుటుంబానికి ఆర్థిక భరోసా కార్యకర్త అంటే కుటుంబమేనని మరోసారి నిరూపించిన బీఆర్ఎస్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 26:** నెల్లికుదురు మండల కేంద్రంలోని శ్రీరామగిరి మండలంలో చోటు చేసుకున్న విషాద ఘటన బీఆర్ఎస్ శ్రేణులను తీవ్రంగా కలచివేసింది. ఇటీవల ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త హెచ్. యాకయ్య కుటుంబానికి పార్టీ గుండెతో అండగా నిలిచింది. పార్టీ నాయకులు స్వయంగా కుటుంబాన్ని పరామర్శించి, పార్టీ తరపున ఆర్థిక సహాయం అందజేసి బాధలో ఉన్న కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన ప్రతి కార్యకర్త తమ కుటుంబ సభ్యుడేనని, కార్యకర్త మరణించినా అతని కుటుంబాన్ని ఒంటరిగా వదిలే పార్టీ బీఆర్ఎస్ కాదని స్పష్టం చేశారు. యాకయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, కుటుంబానికి ఎప్పుడూ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలవడమే బీఆర్ఎస్ లక్ష్యమని నాయకులు తెలిపారు. బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పడమే కాకుండా, మానవత్వంతో ముందుకు రావడం పార్టీ సంస్కృతికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు డోనికన శ్రీనివాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మిడి యాకుబ్ రెడ్డి, గొల్లపల్లి నరేష్, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఆదూరి కలదర్ రాజ్, మద్దెల రమేష్, నూతన వార్డ్ సభ్యులు పోరండ్ల గణేష్, జంజరాల నరేష్, గొల్లపల్లి వేణు, ఆరేపల్లి మహేష్, పార్టీ నాయకులు రామగిరి ప్రభాకర్, చదల యాకాంతం, ఎడ్ల వెంకన్న, బందు సతీష్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తను కోల్పోయిన బాధను తమ బాధగా భావించి, కుటుంబానికి అండగా నిలవడం ద్వారా బీఆర్ఎస్ పార్టీ అంటే ఒక కుటుంబమే అన్న భావనను శ్రీరామగిరిలో మరోసారి బలంగా చాటింది.

# బర్త్‌డే సంబరాల్లో మంటల త్రిశూలం..





- తప్పించుకున్న పెద్దలు, వణికిపోయిన పిల్లలు..!
- కేసముద్రంలో వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..
- త్రిశూలం తరహా క్రాకర్స్‌తో ప్రాణభయంశాలువతో తల దాచుకున్న ఎమ్మెల్యే..
- పిల్లల భద్రతకు ఎవరు బాధ్యత..?

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 26:** రాజకీయ నేత పుట్టినరోజు వేడుకలు చిన్నారి పిల్లల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టిన ఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రముఖ నేత నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ సంబరాలు ఒక్కసారిగా భయానక దృశ్యాలుగా మారాయి. వేడుకల సమయంలో త్రిశూలం ఆకారంలో ఉన్న క్రాకర్స్‌ను ఎమ్మెల్యే మురళీనాయక్‌తో పాటు మార్కెట్ చైర్మన్ చేతుల్లో పట్టుకున్నారు. అవి ఒక్కసారిగా పైకి లేచి మంటలు, మెరుపులు ఎగిసి పడటంతో అక్కడ పరిస్థితి అదుపు తప్పింది. వారి శరీరాలపై చిన్న చిన్న మంటలు పడటంతోఆ సమయంలో అక్కడ ఉన్నది రాజకీయ నేతలు మాత్రమే కాదుడ చిన్నారి పిల్లలు. మంటల మెరుపులు పిల్లల వైపు వెళ్లడంతో ఒక్క క్షణంలోనే ప్రాణభయం మొదలైంది. పిల్లలు భయంతో కేకలు వేస్తూ అటు ఇటు పరుగులు తీయడం చూసి అక్కడున్నవారంతా గుబులు చెందారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే మురళీనాయక్ తనపై ఉన్న శాలువను నెత్తిపై కప్పుకుని మంటల నుంచి తప్పించుకున్నట్లు తెలుస్తోంది. కానీ అదే సమయంలో పిల్లల పరిస్థితి ఏమైంది? వాళ్లను కాపాడే బాధ్యత ఎవరు తీసుకున్నారు? అన్న ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇక్కడ మరో అంశం చర్చకు దారి తీస్తోంది. అక్కడ ఉన్న రాజకీయ కార్యకర్తలలో చాలామంది తల్లిదండ్రులే. తమ పిల్లల వయసు పిల్లలు అక్కడే ఉండటం చూసి వాళ్లే భయంతో ఒకరినొకరు ప్రశ్నించుకుంటూ, "మన పిల్లలు ఇలాంటి పరిస్థితుల్లో ఉంటే ఏమయ్యేది?" అంటూ ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎమ్మెల్యే మురళీనాయక్ వృత్తిరీత్యా ఒక డాక్టర్ కావడం ఈ ఘటనను మరింత గంభీరంగా మార్చుతోంది. ప్రాణాల విలువ తెలిసిన వ్యక్తి, ప్రమాదాల తీవ్రత అర్థం చేసుకునే డాక్టర్‌నే ఈ తరహా ప్రమాదకర సంబరాల్లో పాల్గొనడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ఘటన అనంతరం అక్కడే ఉన్నవారు ఈ అంశంపై చర్చించుకుంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు అందరిలోనూ ఒకే ప్రశ్నడ "ఇలాంటి పరిస్థితులు మళ్లీ జరిగితే పిల్లల భద్రతకు ఎవరు హామీ ఇస్తారు?" ఒక్క క్షణం ఆలస్యం జరిగి ఉంటే పరిస్థితి ఎంత భయంకరంగా మారేదో ఊహించడానికే ప్రజలు భయపడుతున్నారు. బర్త్‌డే సంబరాల కోసం చిన్నారి ప్రాణాలను తృణప్రాయంగా చూడడం ఎంతవరకు న్యాయం? అన్న ప్రశ్న ఇప్పుడు కేసముద్రలో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదకర సంబరాలకు అనుమతి ఇవ్వకూడదని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికంగా ఆందోళన చెందుతున్నారు.

# బాలలను అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టింస్తారు: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**తొలి అక్షరం/కర్నూలు డిసెంబర్ 26:-** బాలలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్నారు. శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ లో నిర్వహించిన వీర్ బాల్ దివస్ -2025 వేడుకల కార్యక్రమంలో కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల ధైర్యాన్ని, త్యాగాన్ని స్మరించుకుంటూ వీర్ బాల్ దివస్ -2025 ను నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా వీర్ బాల్ పురస్కారాలు అందుకున్న వారిలో కర్నూలు జిల్లా మద్దికెర మండలానికి చెందిన పారా అథ్లెట్ హెచ్.యు. శివాని ఉండడం జిల్లాకు గర్వకారణం అని కలెక్టర్ ప్రశంసించారు. సిక్కుల పదవ గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు 9 ఏళ్ల జోరావర్ సింగ్, ఐదేళ్ల ఫతేసింగ్ ల అమర త్యాగాన్ని స్మరించుకుంటూ 2022 నుండి భారత ప్రభుత్వం వీర్ బాల్ దివస్ ను ప్రతి ఏడాది డిసెంబర్ 26న నిర్వహిస్తోందని తెలిపారు. బాలలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేయగలరని, ప్రత్యేకించి జిల్లాలో బాలల కోసం పనిచేసే సంస్థలు, ఎన్జీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు చొరవ తీసుకొని బాలల అభివృద్ధి కోసం వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి విజయ, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి జుబేదాబేగం, డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, బాలల అబ్జర్వేషన్ హోమ్స్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట ప్రజల గుండెచప్పుడు 'వేం'.. అభివృద్ధికి చిరునామా నరేందర్ రెడ్డి సేవలు మరువలేనివి



- సీఎం ప్రజా వ్యవహారాల సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ
- ఒకే వేదికపై బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి మాజీ అధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి500 మందికి అన్నదానం..
- నేతల కలయికతో కార్యకర్తల్లో జోరుగా చర్చ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 24:** మానుకోట ప్రజల గుండెచప్పుడు, నిత్యం ఈ ప్రాంత అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు వేం నరేందర్ రెడ్డి సేవలు మరువలేనివని మానుకోట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో రాష్ట్ర ప్రభుత్వ సీఎం ప్రజా వ్యవహారాల సలహాదారుడు, స్థానిక మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ హెచ్. వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, పార్టీ నాయకత్వం, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు పాల్గొని వేం నరేందర్ రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించి మానవీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ, మానుకోట ప్రాంత బిడ్డగా వేం నరేందర్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. నెల్లికుదురు మండల అభివృద్ధిలో స్పష్టమైన 'వేం మార్క్' కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా స్థానిక విశ్రాంతి భవనం అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ---ఆ నేతలు ఒక్కటైనట్లేనా..?కార్యకర్తల్లో తీవ్ర చర్చప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు రాజకీయంగా కూడా ఆసక్తికర మలుపు తిరిగాయి. గత కొంతకాలంగా ఎడమొహం పెడమొహం లాగా ఉండి, మండలంలో గ్రూప్ రాజకీయాలకు దారితీసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి ఇద్దరూ ఒకే వేదికను పంచుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. వేం నరేందర్ రెడ్డి బర్త్‌డే వేడుకల్లో పరస్పరం స్వీట్లతో కేక్ తినిపించుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో కార్యక్రమం మొత్తం సంబర వాతావరణంలో సాగింది. ఈ పరిణామంతో పార్టీలో ఉన్న కార్యకర్తల్లో తీవ్ర చర్చ ప్రారంభమైంది. ఈ ఇద్దరు నేతలు నిజంగా ఒక్కటైనట్లేనా..?ఇకపై ఒకే తాటిపైకి వచ్చి పార్టీని నడిపిస్తారా..?అలా జరిగితే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు నూతన ఉత్సాహం వస్తుందని, పార్టీ మరింత బలోపేతమవుతుందని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. వేం నరేందర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన ఈ నేతల కలయిక మానుకోట రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది కావచ్చని కార్యకర్తలు భావిస్తున్నారు.




# బీసీల అభ్యున్నతి బిజెపితోనే...: పి.వి.యన్ మాధవ్ రాష్ట్ర అధ్యక్షులు



**తొలి అక్షరం/కర్నూలు డిసెంబర్ 26:-** బీసీల అభ్యున్నతి బిజెపితోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ఓబిసి రాష్ట్ర పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ అధ్యకతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బిజెపి పార్టీ ఏనాడు కుల,మతాలకు తావ్వదని, కుల రాజకీయాలు చేయదన్నారు. అయితే రాష్ట్రంలో ఉండే 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కుల వృత్తులను నమ్ముకుని సంస్కృతి, సాంప్రదాయాలతో జీవిస్తున్న ప్రతి బీసీకి బిజెపి అండగా ఉంటుందన్నారు. కుల దైవారాన్ని నమ్ముకుని కుల వృత్తులతో బతుకుతున్న బీసీలకు బిజెపి చేరువవుతుందన్నారు. ఓవైపు బీసీలలో ఉండే ఆచార వ్యవహారాలను గౌరవిస్తూనే మరోవైపు కూటమి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి వారికి ఉండే వారు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అప్పుడే బీసీల్లో ఉన్నటువంటి అనేక సమస్యలు దూరమై వారు కూడా అభివృద్ధి వైపు అడుగులు వేస్తారన్నారు. ఇకనుంచి బిజెపి, బీసీలు వేరు కాదని,బీసీల అభివృద్ధి కోసం బిజెపి ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. బీసీల్లో ఇంకా అనేక కులాలు వివక్షతకు గురవుతున్నాయి అన్నారు. ఈ ఆశ మనతో పోవడానికి బిజెపిలో ఉన్న ప్రతి కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్,అన్ని జిల్లాల ఓబిసి అధ్యక్షులు, రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు.

# 1000 కోట్ల క్లబ్‌లో 'ధురంధర్'..

## 2025 బాక్సాఫీస్ కింగ్‌గా రణ్‌వీర్ సింగ్!





బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.1,000 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని దాటింది. క్రిస్మస్ పర్వదినం (డిసెంబర్ 25) రోజున ఈ అరుదైన ఘనతను అందుకున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థలు జియో స్టూడియోస్, బీ62 స్టూడియోస్ అధికారికంగా ప్రకటించాయి. దీంతో, ఈ క్లబ్‌లో చేరిన 9వ భారతీయ చిత్రంగా 'ధురంధర్' రికార్డు సృష్టించింది.

డిసెంబర్ 5న విడుదలైన ఈ సినిమా, తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లింది. ట్రేడ్ వర్గాల నివేదికల ప్రకారం, 21వ రోజు ముగిసేసరికి ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.1006.7 కోట్లు వసూలు చేసింది. ఇందులో భారతదేశం నుంచి రూ.668.80 కోట్ల నెట్ (రూ.789.18 కోట్ల గ్రాస్) వసూళ్లు రాగా, ఓవర్సీస్ మార్కెట్ల నుంచి రూ.217.50 కోట్లు వచ్చాయి. ఈ విజయంతో, 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా 'కాంతార: చాప్టర్ 1'ను 'ధురంధర్' అధిగమించింది.

ఈ విజయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ జియో స్టూడియోస్ ఒక పోస్టర్‌ను విడుదల చేసింది. "1000 కోట్ల క్లబ్‌లో గర్వంగా అడుగుపెట్టాం. 'ధురంధర్' ప్రభంజనం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోంది" అని పేర్కొంది. ఈ సినిమా విజయంపై చిత్ర పరిశ్రమ నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, దర్శకుడు ఆదిత్య ధర్‌ను ప్రశంసిస్తూ ట్వీట్ చేశారు. ఈ సినిమాకు లభిస్తున్న అద్భుతమైన స్పందనతో చిత్రబృందం సీక్వెల్‌ను కూడా ప్రకటించింది. 'ధురంధర్ పార్ట్ 2: ది రివెంజ్' పేరుతో రానున్న ఈ చిత్రాన్ని 2026 మార్చి 19న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సీక్వెల్‌ను హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల చేయనుండటం విశేషం. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రణ్‌వీర్‌తో పాటు అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, ఆర్. మాధవన్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాతో రణ్‌వీర్ సింగ్ తన కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకుని, షారుఖ్ ఖాన్, ప్రభాస్ వంటి స్టార్ల సరసన నిలిచారు.

# నాగ చైతన్య కోసం సితార పెద్ద సెటప్..!



సితార ఎంటర్టైన్మెంట్స్ టాలీవుడ్ లో ప్రస్తుతం స్మాల్, మీడియం నుంచి భారీ బడ్జెట్ సినిమాలు చేస్తున్న నిర్మాణ సంస్థ. సూర్యదేవర నాగ వంశీ ఈ బ్యానర్ లో వరుస సినిమాలు నిర్మిస్తున్నారు. ఐతే ఈ బ్యానర్ లో మొదటి సినిమాగా వచ్చింది శైలజా రెడ్డి అల్లుడు. నాగ చైతన్య తోనే ఈ బ్యానర్ మొదలైంది. ఆ తర్వాత సక్సెస్ ఫుల్ సినిమాలు చేస్తూ ఆడియన్స్ ని అలరిస్తుంది. 2018లో నాగ చైతన్యతో శైలజా రెడ్డి అల్లుడు చేసిన సితార నాగ వంశీ ఈ ఏడేళ్లలో ఎన్నో సినిమాలు చేశారు. . నాగ చైతన్య 25వ సినిమా కోసం.. ఐతే మళ్లీ నాగ చైతన్యతో చేసే అవకాశం రాలేదు. నాగ చైతన్య కూడా తనతో బ్యానర్ మొదలు పెట్టి మరో సినిమా చేయట్లేదని నాగ వంశీని అడుగుతున్నాడట. ఐతే ఆ విషయాన్నే రీసెంట్ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు నాగ వంశీ. నాగ చైతన్య కోసం ఒక భారీ ప్లాన్ ఉందని అంటున్నారు నాగ వంశీ. నాగ చైతన్య 25వ సినిమా కోసం పెద్ద సెటప్ రెడీ చేస్తున్నామని అన్నారు. కుదిరితే 25వ సినిమా లేదంటే ఎప్పుడైనా సరే నాగ చైతన్యతో సినిమా మాత్రం వేరే లెవెల్ లో ఉంటుందని అంటున్నారు నాగ వంశీ. ఎందుకంటే తమ తొలి సినిమా హీరో కాబట్టి కచ్చితంగా అతని మీద స్పెషల్ ఇంట్రెస్ట్ ఉంటుంది. నాగ చైతన్య కూడా తండేల్ తర్వాత కెరీర్ మీద మరింత ఫోకస్ తో సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం కార్తీక్ దండుతో సినిమా చేస్తున్న చైతన్య నెక్స్ట్ సితార తో దాదాపు కన్ ఫర్మ్ అయినట్టే అని తెలుస్తుంది.

# డైరెక్టర్ తో పెళ్లి.. ?

## క్లారిటీ ఇచ్చిన బ్యూటీ!



సెలబ్రిటీలు ఎప్పుడైనా ఎవరితో అయినా కలిసి కనిపిస్తే చాలు.. వారి మధ్య ఎఫైర్ రూమర్స్ స ృష్టిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఒక్కొక్కసారి ఆ రూమర్స్ నిజం అవుతాయి కూడా.. ఈ క్రమంలోనే తాజాగా ప్రముఖ హీరోయిన్ ఈషా రెబ్బా గురించి కూడా గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రూమర్స్ వైరల్ అవడంతో ఈ విషయాలపై ఆమె స్పందిస్తూ రూమర్స్ కి చెక్ పెట్టింది.

తెలుగమ్మాయిగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న ఈమె గత కొద్ది రోజులుగా ప్రముఖ డైరెక్టర్, నటుడు అయిన తరుణ్ భాస్కర్ తో ప్రేమలో పడిందని, వివాహం కూడా చేసుకోబోతోంది అంటూ రూమర్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వీరిద్దరూ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ఓం శాంతి శాంతి శాంతి. ఇటు విడుదలకు దగ్గరవుతున్న నేపథ్యంలోనే.. వీరి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి.. ఇకపోతే ఈ చిత్రానికి ఏ.ఆర్ సజీవ దర్శకత్వం వహిస్తూ ఉండగా.. ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది . వచ్చే ఏడాది జనవరి 23న థియేటర్లలోకి రాబోతోంది ఈ సినిమా. ఇటు సినిమాపై అంచనాలు పెరుగుతున్న నేపథ్యంలో.. మరోవైపు వీరిద్దరి మధ్య ప్రేమ, పెళ్లి అంటూ రూమర్లు జోరుగా వినిపిస్తున్నాయి. అలా ఈ సినిమా షూటింగ్ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారని.. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అంటూ వార్తలు ఊపందుకున్నాయి. దీనికి తోడు వీరిద్దరూ ఇటీవల తిరుమలలో కలిసి సందడి చేయగా.. అందుకు సంబంధించిన వీడియోలు , ఫోటోలు కూడా వైరల్ అవ్వడంతోనే ఈ వార్తలు మరింత బలంగా వినిపిస్తున్న కారణంగా.. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోని పంచుకుంది. ఎప్పుడు పెళ్లి చేసుకుంటారు? అని అడిగే వారికి సమాధానంగా ఒక వైరల్ మీమ్ వీడియోని పోస్ట్ చేసింది. ఇందులో ఒక రాజకీయ నాయకుడు ఇంగ్లీషు స్పీచ్ ని బ్యాగ్రౌండ్ లో ఉపయోగిస్తూ.." ఏ పనులు ఏ సమయంలో జరగాలో.. అవి ఆ సమయంలోనే జరిగి తీరుతాయి" అనే డైలాగ్ జత చేసింది. మొత్తానికైతే తన పెళ్లిని కాలమే నిర?యిస్తుందని.. పెళ్లికి ఇప్పట్లో తొందర ఏమీ లేదు అన్నట్లుగానే కామెంట్ చేసింది. ప్రస్తుతం ఈ వైరల్ మీమ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఒక్క వీడియోతో డైరెక్టర్ తో పెళ్లి పై క్లారిటీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. ఏది ఏమైనా ఇన్ని రోజులు వస్తున్న రూమర్స్ కి చెక్ పెట్టింది. ఇక తాజాగా వీరు నటిస్తున్న ఓం శాంతి శాంతి శాంతి సినిమా విషయానికొస్తే.. ఈ సినిమా ఒక మలయాళ హిట్ మూవీకి రీమేక్ అన్నట్టు సమాచారం. మరి జనవరి 23న థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# ట్రోల్స్ గురించి ఆలోచిస్తూ కూర్చోవద్దు : తేజ సజ్జా



తనపై వచ్చిన ట్రోల్స్‌పై యువ నటుడు తేజ సజ్జా స్పందించారు. పెద్ద పెద్ద హీరోలను కూడా ట్రోల్స్ చేస్తుంటారని, జాతీయ అవార్డులు వచ్చిన చిత్రాలపై కూడా విమర్శలు వస్తుంటాయని ఆయన అన్నారు. తాజాగా విలేకరులతో మాట్లాడిన ఆయన, ఎవరో ఏదో అన్నారని ఆలోచిస్తూ కూర్చుంటే ముందుకు కదలలేమని అన్నారు. మన ప్రతిభను నమ్ముకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.


ఇప్పుడు కాకపోతే పదేళ్ల తర్వాత అయినా మనపై వచ్చిన విమర్శలకు సమాధానాలు దొరుకుతాయని, అసలు వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. దేనికైనా సమయం రావాలని, అప్పుడే మన విలువ తెలుస్తుందని అన్నారు. విమర్శించే వారి గురించి ఆలోచిస్తే పని చేయలేమని అన్నారు. ప్రేక్షకులను కొత్త కథలతో ఎలా అలరించాలో ఆలోచించాలని అన్నారు. మనకంటూ గుర్తింపు వచ్చిన తర్వాత, ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇక్కడి దాకా వచ్చానని చెప్పడం కంటే ప్రేక్షకుల వల్లే ఈ స్థాయిలో ఉన్నానని చెప్పాలని అభిప్రాయపడ్డారు. ఎందుకంటే బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వారికి ఒత్తిడి, ఇబ్బందులు ఉంటాయని, లేని వారికి అలాంటివేమీ ఉండవని గుర్తు చేశారు. పరిశ్రమకు రాగానే ఒకేసారి పెద్ద హీరో అయిపోవాలని అనుకోకూడదని అన్నారు. మనతో సినిమా తీస్తే మినిమం గ్యారెంటీ ఉంటుందనుకునేలా మనం నిరూపించుకోవాలని అన్నారు. అవకాశాలు వచ్చే వరకూ పరిశ్రమలో పని చేస్తుండాలని అన్నారు. నటుడు రవితేజ పది సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారని గుర్తు చేశారు. అంత కష్టపడ్డారు కాబట్టే ఈ రోజు ఆ స్థాయికి ఎదిగారని అన్నారు. తాను చేసిన సినిమాల్లో ఏది ఇష్టమంటే చెప్పలేని పరిస్థితి అని తెలిపారు. 'హనుమాన్' వచ్చినప్పుడు బాగా చేశాననిపించిందని 'మిరాయ్' వచ్చాక అంతకంటే బాగా చేశానని అనిపించిందని తెలిపారు.

# ఈ వారం విడుదలైన సినిమాల రేటింగ్స్

**ముందు వరుసలో నిలిచిన 'ఛాంపియన్'**

**ఆడియన్స్ ను మెప్పించిన 'శంబాల' - 'ఈషా'**

**విలేజ్ నేపథ్యంతో ఆకట్టుకున్న 'దండోరా'**



ఈ ఏడాదిలో పెద్ద సినిమాల జోరు తక్కువేనని చెప్పాలి. థియేటర్ల దగ్గర చిన్న సినిమాల సందడి ఎక్కువగా కనిపిస్తూ వచ్చింది. ఏడాది చివరికి చేరుకుంటూ ఉండగా, ఈ వారంలో కూడా థియేటర్ల దగ్గర చిన్న సినిమాల హడావిడినే కనిపించింది. ఆ సినిమాల జాబితాలో ఛాంపియన్ .. శంబాల .. దండోరా .. ఈషా వంటి సినిమాలు ఉన్నాయి. ఈ మూడింటిలో కాస్త ఎక్కువ బడ్జెట్ లో రూపొందిన సినిమాగా 'ఛాంపియన్' కనిపిస్తుంది. రోషన్ - అనశ్వర రాజన్ జంటగా నటించిన సినిమా ఇది. స్వప్న సినిమా బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమాకి, ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించాడు. రోషన్ - అనశ్వర జోడీగా కొత్తగా అనిపించడం .. రెండు పాటలు జనంలోకి వెళ్లడం వలన ఈ సినిమాపై బజ్ ఏర్పడింది. రజాకార్ల కాలంలో నడిచే ఈ కథకి, చాలా సైట్లు 2.5 నుంచి 3 వరకూ రేటింగ్ ఇచ్చాయి. ఆ తరువాత స్థానంలో నిలిచిన సినిమాగా 'శంబాల' కనిపిస్తుంది. ఆది సాయికుమార్ .. అర్చన అయ్యర్ .. శ్వాసిక విజయ్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి చాలా సైట్లు 2.5 రేటింగును ఇచ్చాయి. ఇక పెద్దగా పబ్లిసిటీ లేకపోయినా 'ఈషా' కూడా థియేటర్ల దగ్గర సందడి చేసింది. హారర్ థ్రిల్లర్ కంటెంట్ పట్ల ఆసక్తిని చూపించిన ప్రేక్షకుల సంఖ్య ఎక్కువగానే కనిపించింది. హెబ్బా పటేల్ - అఖిల్ రాజ్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా కూడా ఎక్కువ సైట్ల నుంచి 2.5 రేటింగ్ నే తెచ్చుకుంది. శివాజీ - నవదీప్ నటించిన 'దండోరా' కూడా ఎక్కువగా 2.5 .. 2.75 రేటింగ్ నే నమోదు చేసింది. విలేజ్ నేపథ్యంతో కూడిన ఈ సినిమా, ఎమోషన్స్ వైపు నుంచి ఎక్కువగా కనెక్ట్ అయింది.